అందించింది. చేయూత బాధ్యులు తుమ్మా భాస్కర్, స్వరాజ్యలక్ష్మి పర్యవేక్షించారు.

2. 21-9-2008: కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో పేద విద్యార్థులయిన ఆర్.అనూష, ఆర్.సుప్రియ లకు భీందేవరపల్లికి చెందిన బుర్రరమేష్‌కు, ఎల్కతుర్తికి చెందిన తలపాక లావణ్యకు స్కాలర్‌షిప్‌గా ఒక్కొక్కరికీ వెయ్యిరూపాయలను అందించటం జరిగింది. సాంబశివరావు పర్యవేక్షించారు.

3. 10-10-2009: కర్నూలు జిల్లాలో వచ్చిన వరదల్లో బాధితులను ఆదుకోవటానికి టివి-9 వారు చేపట్టిన చర్యలకు సాయంగా 'చేయూత' తరపున రూ. 23,200లను అందించాం. విక్రమ్, స్వరాజ్యలక్ష్మి, కె.వి.ఆర్., జ్వానేష్‌లు పర్యవేక్షించారు.

'చేయూత' అవసరాన్ని గుర్తించి కొందరు దాతలు విరాళాలందించారు. వారిలో తుమ్మా ప్రమిద (రూ.5000/-), తుమ్మా ప్రసాద్ (రూ.1000/-), యస్.నాగేశ్(రూ.1000/-), విజయగోపాల్ (రూ.1000/-), తుమ్మా భాస్కర్ (రూ.5000/-)లు వున్నారు. అలాగే వరద బాధితుల సహాయార్థం కోరిన వెంటనే సాయమందించిన వారున్నారు.

| | | | |
|---|---|---|---|
| 1. కె.వి.ఆర్ & మిత్రులు | 12,000/- | 2. ఎన్.విక్రమ్ | 1000/- |
| 3. ఎమ్.ఎన్.గుప్తా | 1000/- | 4. ఎమ్.ఎస్.ఎన్.మూర్తి | 1000/- |
| 5. బి.లీల | 1000/ | 6. టి.భాస్కర్ | 1000/- |
| 7. ఎన్.నవతేజ | 2000/- | 8. వి.వి.ఎన్.మూర్తి | 1000/- |
| 9. ఆదిలాబాద్ జిల్లా సభ్యులు | 1000/- | 10. వరంగల్ జిల్లా సభ్యులు | 600/- |
| 11. అజ్ఞాత మిత్రుడు | 600/- | | |

'మానవ వాదులు మానవతావాదులు కూడా' అని రుజువు చేయటానికి చేయూత నిదర్శనంగా నిలవాలి. అది జరగాలంటే స్వచ్ఛందంగా విరాళదాతలు ముందుకు రావాలి. చేయూతకు అందే ప్రతిరూపాయికూడా దాతలు కోరిక మేరకు సద్వినియోగమవుతుందని మా.వి.వే. దాతలకు హామీయిస్తుంది. **చేయూతకుగానీ, మా.వి.వే.కు గానీ ఇచ్చే విరాళాలపై ఆదాయపు పన్ను 50% మినహాయింపు వుంటుంది. 10-12-2007 నుంచి మా.వి.వే. ఈ సదుపాయాన్ని నిరవధికంగా పొందగల్గింది.**

## కలుసుకుందాం-తెలుసుకుందాం

గ్రేటర్ హైదరాబాద్‌లోని మానవవాద, హేతువాద, ఇతర అభ్యుదయ భావాలున్న కుటుంబాలన్నింటిని నెలనెలా కలపటానికి ఏర్పర్చుకున్న కార్యక్రమం పేరు 'కలుసుకుందాం-తెలుసుకుందాం'. ఈ కార్యక్రమం ఏర్పాటుకు ఆలోచన, ప్రేరణ అందించిన వ్యక్తి మిత్రుడు యం.యాదగిరి. 21-6-2009 నుండి మొదలై ఇప్పటివరకు నిరంతరాయంగా ఈ కార్యక్రమం కొనసాగుతూనేవుంది. వాటి వివరాలు చూడండి.

| క్ర.సం. | తేదీ | ఆతిథ్యమిచ్చిన కుటుంబం | ప్రాంతం |
|---|---|---|---|
| 1. | 21-6-2009 | లత & యాదగిరి | సనత్‌నగర్ |
| 2. | 19-7-2009 | విష్ణుచారి | భువనగిరి |
| 3. | 16-8-2009 | లీల, సాంబశివరావు | మియాపూర్ |
| 4. | 20-9-2009 | చెలిమెల పద్మ & రాజేశ్వర్ | నిజామాబాద్ |
| 5. | 18-10-2009 | స్వరాజ్యలక్ష్మి & విక్రమ్ | కొత్తపేట |
| 6. | 15-11-2009 | టి.వి.రావు | ఉప్పరపల్లి |
| 7. | 20-12-2009 | రాధారాణి & గాంధీ | సోమాజిగూడ |
| 8. | 20-1-2010 | రాధారాణి & గాంధీ | జలవిహార్ |
| 9. | 21-2-2010 | కె.బి.రాజేంద్రప్రసాద్ | సింగపూర్ టౌన్‌షిప్ |
| 10. | 21-3-2010 | ఝాన్సీ & విజయగోపాల్ | మణికొండ |
| 11. | 18-4-2010 | జ్యోతి, వహీద్ & పద్మ, రవీందర్‌రెడ్డి | ఎల్బీనగర్ |
| 12. | 30-5-2010 | లీల, సాంబశివరావు | మియాపూర్ |
| 13. | 20-6-2010 | షరీఫ్‌గోరా | కె.పి.హెచ్.బి. |
| 14. | 18-7-2010 | గుమ్మా వీరన్న | వనస్థలిపురం |
| 15. | 22-8-2010 | హరిప్రసాద్ దేవరపల్లి | శేరిలింగంపల్లి |
| 16. | 19-9-2010 | కె.వి.ఆర్. & జ్వానేష్ | భాగ్యనగర్ కాలనీ |
| 17. | 24-10-2010 | ప్రసాదమూర్తి | గచ్చిబౌలి |
| 18. | 21-11-2010 | ఝాన్సీ & కె.హనుమంతరావు | మెహిదీపట్నం |
| 19. | 26-12-2010 | హ్యూమనిస్ట్ సెంటర్ | బాటసింగారం |

ఈ కార్యక్రమం ఇకపై కూడా నిరంతరాయంగా కొనసాగాలని సభ్యులు కోరుకుంటున్నారు. కుటుంబాల మధ్య పరిచయాలు, స్నేహబంధాలు పెరగటమే కాక, వివిధ అంశాలపై అవగాహనకూడా పెరుగుతుంది. ఇదే కార్యక్రమం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు కూడా అనుసరిస్తే ఉద్యమానికి మేలు జరుగుతుందని అనుభవాలు చెప్తున్నాయి. 19 కుటుంబ సమావేశాలు జరిగినా ఒక నిర్వహణాలోపం కనిపిస్తోంది. ముందస్తు ప్రణాళికతో సమయాన్ని సద్వినియోగ పరచుకునే విధంగా కార్యక్రమ రూపకల్పన జరిగితే మరింత ప్రయోజనం వుంటుంది. ఇకపై అలా జరుగుతుందని ఆశిస్తున్నాను.